జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 06-7-2025 పేజీలు : 9



## భక్తి పరవశంలో జగన్నాథ రథయాత్ర

బంగారు చీపురుతో స్వామివారి
రథ మార్గాన్నీ శుభ్రపరిచిన
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

8 లో..





### వీరుల ప్రాణత్యాగనికి ప్రతీక...

# మోహర్రం పండుగ

**కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ**

**నేడు మొక్కులు చెల్లించనున్న భక్తులు**

**జమ్మికుంట, జూలై05 (ప్రజాజ్యోతి):** వీర మరణానికి ప్రతికగా నిలిచిన మొహర్రం పండుగ ఆదివారం రోజున జరగనుంది. ముస్లింలతో పాటు ఇతర మతస్థులు ఆచరించడం సంప్రదాయంగా వస్తోంది. ఇస్లామియా సంవత్సరాదిలో మొదటి నెల విషాదంతో మొదలవుతుంది.. అదే మొహర్రం. మొహర్రం నెల 10వ తారీఖుని "యౌమె అషురా" అని అంటారు. మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ హుస్సేన్ మృతికి సంతాప సూచకంగా మొదటి పదిరోజులను సంతాపదినాలుగా పాటిస్తారు. ఇస్లాం మతం చివరి ప్రవక్త అయిన హజ్రత్ మహ్మద్ ముస్తాఫా సల్లెల్లాహుఅలైవసల్లెం కుతూరు హజ్రత్ బిబి ఫాతిమా జెహరా (రజి), అల్లుడు హజ్రత్ అలీ (రజి) దైవ సందేశాలను తెలియజేస్తూ ప్రజల జీవన విధానంలో సమూల మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. వారి బిడ్డలు హజ్రత్ ఇమామ్ హసన్ (రజి) హజ్రత్ ఇమాం హుస్సేన్ (రజి) బాల్యం నుండి తాత గారైన మహ్మద్ ప్రవక్త వద్ద గడపడంతో విరిద్దరికి ఇస్లాం మత ఆచార వ్యవహారాలు తెలిసాయి. సూమారు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం "షామ్" రాజ్యాన్ని ప్రస్తుతం ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో ఆ నేల ఇంకా రుధిర వర్ణంలోనే ఉంది. అక్కడ మొలిచిన గడ్డి లాగితే రక్తపు బోట్లురాలుతుంటాయని ప్రతీతి. అదే కర్బాలా మైదానం షామ్ రాజ్యాన్ని పరిపాలించే యాజీద్ రాజు పరమ క్రూర నియంత.హిజ్రీ శకం 50 సంవత్సరాలు గడిచాక మహ్మద్ ప్రవక్త పెద్ద మనువడు హజ్రత్ ఇమామ్ హసన్ సామాన్య జీవితం గడుపుతున్న ఇతని భార్య బీబీ జాహేదాకు సంపదలిస్తానని ప్రలోభపెట్టి ఆమెచే విషప్రయేగం చేయించి హజ్రత్ ఇమామ్ హసన్ ను హతమార్చాడు. ఇస్లాం మత దురహంకారి అయిన యాజీద్ రాజు ఇస్లాం మతానికి వ్యతిరేకంగా...

మిగతా 9లో...

## ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు
- డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి
- ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి
- మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై-05:** ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.

మిగతా 3లో...



## 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానం పై ఉంటుంది
- వయోవృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని దరఖాస్తు పై తీర్పు వెలువరించిన జిల్లా కలెక్టర్

7

## ఆల్ఫోర్స్‌లో విద్యార్థులకు హౌస్ ఎలక్షన్స్



సుల్తానాబాద్ జులై 5 (ప్రజా జ్యోతి): పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ఆల్ ఫోర్స్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ధ్రువ, లక్ష్య, సరస్ ,తేజస్ గ్రూపులకు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదు ఇచ్చేందుకు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తున్నామని అందులో భాగంగానే వివిధ అంశాలపై పోటీలు నిర్వహించేందుకు పాఠశాలలో నాలుగు గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల తతంగాన్ని తలపించే విధంగా విద్యార్థుల ను ఓటింగ్ ద్వారా కెప్టెన్, వైస్ కెప్టెన్లను ఎన్నుకోవడంతో గ్రూపుల మధ్య పోటీ తత్వం ఏర్పడుతున్నారు. పోటీల్లో నిలబడ్డ విద్యార్థులు తమకు ఓటు వేయాలని అభ్యర్థులు నిర్వహించిన ప్రచారం ఎన్నికల వాతావరణాన్ని తలపించాయి . ఈ ఎన్నికలలో విద్యార్థులు తమ యొక్క ఓటు హక్కును విధిగా ఉపయోగించుకున్నారు చిన్నతనంలోనే ఓటు హక్కును వినియోగించుకోవడంతో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు., దీంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని భవిష్యత్తులో మంచి రాజకీయ నాయకులు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు, ప్రిన్సిపల్, ఆధ్యాపబృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నాయకుడి బ్రోచర్ ఆవిష్కరణ





కోనరావుపేట:జులై.5(ప్రజా జ్యోతి):రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మేధావి పాండిచ్చేరి మొట్టమొదటి లెఫ్టినెంట్ గవర్నర్ కీ.శే. శ్రీ శీలం లక్ష్మణ్ 45 వ వర్ధంతి సందర్భంగా మున్నూరు కాపు విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘము జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య కరపత్రాన్నీ ఆవిష్కరించారు. ఇ కార్యక్రమంలో కొనరావుపేట మండల అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు జిల్లా కార్యదర్శి వేల్పుల తిరుపతి విద్యావంతుల వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల మహిపాల్ నాయకులు అరె తిరుపతి ఇప్పపూల లక్ష్మణ్ బత్తుల భూమేష్ ఇప్పపుల రాజు నంది శ్రీనివాస్ కొమ్ము లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి





సుల్తానాబాద్ జులై 5 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా రామ్ చంద్రరావు ఎన్నికైన సందర్భంగా శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



గోదావరిఖని , జులై 5(ప్రజా జ్యోతి) : చిరువ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని వార సంతలో వ్యాపారులకు అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ పి ఎం స్వనిధి పథకం వీధి వ్యాపారులకు వరమన్నారు.సకాలంలో వాయిదాలు చెల్లిస్తూ రుణం తీర్చినట్లయతే తరువాతి రుణం అంతకంటే పెద్ద మొత్తంలో మంజూరవుతుందన్నారు.మైక్రో పై వడ్డీల బారిన పడకుండా ఉండడానికి వీధి వ్యాపారులకు ఎలాంటి హామీ లేకుండానే పి ఎం స్వనిధి రుణం మంజూరవుతుందని అన్నారు.ప్లాస్టిక్ వాడకం నిషేధం,పరిసరాల పరిశుభ్రత,కుక్క కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. అంతకముందు 8ఇంక్లైన్ కాలనీలో చేపట్టిన పిచ్చి చెట్లు,తుప్పలు,పొదల తొలగింపు పనులను కూడా ఆయన పర్యవేక్షించారు.ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు.అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాల గోడ లపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు.హోటళ్లు,రెస్టారెంట్ లలో పరిశుభ్రత తీరును పరిశీలించారు.నిల్వ చేసిన అనారోగ్యకర పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు.ఈ కార్యక్రమాలలో నగర పాలక సంస్థ శానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్,హెల్త్ అసిస్టెంట్ సంపత్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా ఆర్ పిలు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

**- పట్టణ ప్రజలకే పరిమితమవుతున్న దివ్యాంగుల సంక్షేమ పథకాలు -సామాజిక కార్యకర్త ఎలగుర్తి కిరణ్ కుమార్**



కొడిమ్యాల,జులై 5,(ప్రజాజ్యోతి): జిల్లాలోని వివిధ మండలాల్లో,గ్రామాల్లో అనేకమంది దివ్యాంగులు ఉన్నప్పటికి వారి యొక్క హక్కులను పొందుకోలేకపోతున్నారని సామాజిక కార్యకర్తల కిరణ్ కుమార్ అన్నారు.పిడబ్ల్యుడి ఆక్ట్ 2016 ప్రకారం దివ్యాంగుల శ్రేయస్సుకై అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పథకాల విషయంలో చట్టాల విషయంలో అవగాహన లేనందున ముఖ్యంగా గ్రామాల్లోని దివ్యాంగులు దయనీయ జీవనాన్ని కొనసాగించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని దీనిపైన మహిళా స్వశక్తి సంఘాలు స్వచ్ఛంద సంస్థలు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మానవతా దృక్పథంతో సమన్వయంతో ఆలోచించి సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని,అంతేకాకుండా ఆయా గ్రామాల్లో మండలాల్లో దివ్యాంగుల కొరకై స్వశక్తి గ్రూపులను ఏర్పాటు చేసి నిర్వహణ కొనసాగించాలి.దివ్యాంగులు కేవలం ప్రభుత్వము అందించే పెన్షన్ మాత్రమే ఉపయోగించుకుంటూ వారి హక్కులను గురించి పథకాలను గురించి ఆలోచించలేకపోతున్నారని వాపోయారు.పట్టణాల్లో ఉన్న ఆలోచనపరులైన దివ్యాంగులు మాత్రమే వివిధ పథకాల్లో లబ్ధిని పొందుకుంటున్నారని గ్రామాల్లోని దివ్యాంగులకు పథకాల గురించి అవగాహన లేనందున వినియోగించు కోలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా గ్రామస్థాయి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు దివ్యాంగుల హక్కుల పైన చట్టాల పైన పథకాల పైన అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి వారి యొక్క విన్నపాలను సలహాలను సూచనలను ఆలోచించి అమలు పరచడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు అందించే విధంగా ప్రోత్సహించి దివ్యాంగుల అభ్యున్నతికై కృషి చేయాలని,కేవలం డిసెంబర్ 23న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంజరిపి కార్యక్రమాన్ని చేపట్టిచేతులు దులుపుకోవడం కాకుండాప్రతినెలగ్రామాల్లోప్రత్యేకంగాసదస్సులనుఏర్పాటుచేసిఅవగాహనలుకల్పించాలన్నారు.దివ్యాంగుల చట్టాలు పథకాలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాల దివ్యాంగులకు అమలయ్యేలా చూడాలని అన్నారు.

## జగిత్యాల ఆల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవం



జగిత్యాల్ టౌన్,జులై 5, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ శివవీధిలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించిన చైర్మన్ నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తమ ప్రేమఆప్యాయతలను చూపిస్తున్నారు,మతాలకు అతీతంగా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత అని ఆయన అన్నారు,విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ తల్లి మైసమ్మ పోచమ్మ తెచ్చామమ్మ బోనం అమ్మ బోనమే మా దైవం నృత్యాలు అందర్నీ ఆకర్షింప చేశాయి సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి**

**ఏఐ టూల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి**

**మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై-05:** ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నెర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ధూప,దీప,నైవేద్య అర్చక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా శ్రావణ్ కుమార్



**గోదావరిఖని , జులై 5(ప్రజా జ్యోతి) :** ధూప,దీప,నైవేద్య అర్చక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా గోదావరిఖనికే చెందిన ఏటూరి శ్రావణ్ కుమార్ ఆచార్యులు నియామితులయ్యారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో జరిగినతెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరంబుదూరు శ్రీకాంత్ ఆచార్యులు ప్రకటించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాందూరి దామోదరచార్యులు నియామక పత్రాలను శ్రావణ్ కుమార్ కు అందజేశారు. రామగుండం మండల అధ్యక్షులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మండలాల అధ్యక్షులు ఏటూరి శ్రావణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా కుక్క గంగా ప్రసాద్





**ఎన్టిపిసి,,(ప్రజాజ్యోతి), జూలై 5:** రామగుండంకు చెందిన కుక్క గంగ ప్రసాద్ డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికయ్యారు. శనివారం రామగుండం పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం పర్యటించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నేడు రామగుండం రావడం జరిగిందని రామగుండం నియోజకవర్గంలో అంబేద్కర్ సంఘాన్ని విస్తరింపజేసి దళిత పీడిత వర్గాల కోసం కృషి చేస్తారని ఆశిస్తూ రామగుండం పట్టణానికి చెందిన కుక్క గంగా ప్రసాద్ ను తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించడం జరిగిందని తెలిపారు. అనంతరం కుక్క గంగా ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి మాటూరు రత్నం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం , పాలకుర్తి మండలాలతో పాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ సంఘాన్ని విస్తరింపజేసి సంఘాన్ని బలోపేతం చేయటకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుముళ్ళ కనకపాల్ , ఈధునూరి సదానందం , రాజేశం , బుష్పాక గంగారామ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామాన విస్తరింప చేస్తు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న మాటూరీ రత్నం ను అమెరికాకు చెందిన థియోలాజికల్ యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ , డెల్లాస్ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసిన సందర్భంగా శాలువాలతో సత్కరించారు

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు చివరి తేదీ జూలై 11

**చొప్పదండి, జూలై 5 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియెట్ దూరవిద్య ప్రవేశాలు ప్రారంభమయ్యాయని చొప్పదండి కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ తెలిపారు. 12 జూన్ 2025 నుండి 11జూలై 2025 వరకు అడ్మిషన్ కు అవకాశం ఇచ్చారనీ అన్నారు. పదవ తరగతి చదవని వారు చదివి ఫెయిల్ అయిన వారు10వ తరగతి అడ్మిషన్ తీసుకోవచ్చుని, పదవ తరగతి పాస్ అయి ఇంటర్ చదవని విద్యార్థులు ఇంటర్లో అడ్మిషన్ తీసుకోవచ్చని వివరించారు. అభ్యర్థులు సదవకాశాన్ని వినియోగించుకోని పై చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందగలరని కోరారు.

## జులై 9 సమ్మెను జయప్రదం చేయాలి

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

**గోదావరిఖని , జులై 5(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఆర్జీవన్ జీడికే 11ఎ గనిలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి హెచ్ఎంఎస్,ఐఎఫ్టియు,టి ఎస్ యు ఎస్,ఏఐఎఫ్టీయూ,టి ఎన్ టి యు సి,ఎస్ జి కే ఎస్ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్,ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి రాయమల్లు,టీ ఎస్ యు ఎస్ నాయకులు పోగుల శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గానికి నష్టదాయకంగా 4లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని,కేంద్ర ప్రభుత్వం 4లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. జులై 9న జరుగు అఖిలభారత సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జీ.రాములు,ఐ.రాజేశం,ఎస్.ప్రసాద్,చింతల శేఖర్,ఎం.రామస్వామి పాల్గొన్నారు.



## బాధిత జర్నలిస్టులకు పరిహారం వెంటనే చెల్లించాలి

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 5:** రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ తరుపున ఇవ్వాల్సిన నష్టపరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ను వారు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో గత ఏడాదికాలంగా అనేక మంది జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలకు గురై, అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలలో చికిత్స పొంది డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా అకాడమీ కమిటీ సమావేశాలు లబ్ధిదారులను గుర్తించే విషయంలో జాప్యం చేయకుండా లబ్ధిదారులను త్వరగా గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగి అదే విధంగా అనారోగ్య బారినపడిన అనేకమంది జర్నలిస్టులు నష్టపరిహారం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కమిటీ సమావేశాలు నిర్వహించి పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులను గుర్తించి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావును కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ పెద్దపల్లి జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.



## ఖని లో నూతన పార్క్ నిర్మాణానికి సింగరేణి డైరెక్టర్ శంకుస్థాపన

**గోదావరిఖని , జులై 5(ప్రజా జ్యోతి) :** సింగరేణి యాజమాన్యం ఆర్జీవన్ లో నూతన పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద దుర్గ మాత అమ్మ వారి ఆలయ కమిటి వారి అభ్యర్ధన మేరకు సన్నహాలు చేసింది. శనివారం సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఇ అండ్ యం) డి.సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన పార్క్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో మొక్కలు నాటి పార్కు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పార్కును సుమారు రూ.5 లక్షల అంచన వ్యయంతో నెల వ్యవధిలో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. వివిధ రకాల ఫల,పుష్పాది మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం విరజిల్లెలా సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు రాజీవ్ రహదారి పక్కన ఉండటం వల్ల రోడ్డు నుండి వెళ్ళు వాహన దారులు,పాదచారులకు సేద తీరవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్.ఓ.టు జిఎం అంజనేయ



ప్రసాద్,డిజియం పారేస్ట్ కర్ణ,అనటికల్ ల్యాబ్ సైంటిఫీక్ ఆఫీసర్ హరిసింగ్,అధికారులు వసంత్ కుమార్,వీరారెడ్డి,టెంపుల్ కమిటి సభ్యులు కొయ్యడ మల్లేష్,నరసింహారెడ్డి, రమేష్,అనిత,ఈశ్వర్ రెడ్డి,సత్యనారాయణ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

### -సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు-దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య




**జమ్మికుంట, జూలై05( ప్రజాజ్యోతి ):** జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ పోచమ్మ మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ముందుగా వివిధ కారణాలతో మరణించిన జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. అనంతరం జిల్లా కార్యదర్శి బోట్ల స్వామిదాస్ కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారన్నారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు అయిలయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టులు స్థానిక జర్నలిస్టులు తదితరులతో పాటు వివిధ పత్రికలు, చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న బి. కళ్యాణ్‌కు ఘన సన్మానం

**- సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ సేవలు అమూల్యమైనవిగా జీఎంల ప్రశంస**

**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :**
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. కళ్యాణ్ మణుగూరు ఏరియాకు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా శనివారం జీఎం కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ జీఎం కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై, కళ్యాణ్‌ను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ బి.కళ్యాణ్ విధుల్లో అంకితభావంతో, నైతికతతో పని చేసి అధికారుల, కార్మికుల మన్ననలు పొందారని ప్రశంసించారు. ఆయన సేవలు ఏరియాకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని, మణుగూరులో కూడా అదే విధంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా




పలువురు అధికారులు కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం ఏ.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ.విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, సుదర్శనం, జనార్ధనరెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీర్‌ఉద్దీన్, నాగేశ్వరరావు, ఉదయభాస్కర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న టీ2 క్వాటర్స్‌పై చర్యలు తీసుకోండి

**- సింగరేణి ఆర్జీ-3 జీఎంను కలిసిన పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్**



**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలంలోని సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో కార్మికుల నివాసంగా ఉన్న టీ2 క్వాటర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుపోయాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని పన్నూర్ గ్రామ పంచాయతీ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ జీఎం నరేంద్ర సుధాకార్ రావును కోరారు. శనివారం జీఎం కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బిల్డింగ్ పైభాగం పూర్తిగా బలహీనంగా మారిపోయిందనీ పైకప్పు విరిగి ఇండ్లలోకి పడిపోతుండటంతో కార్మికులు తీవ్ర భయభ్రాంతులకు లోనవుతున్నారన్నారు. కుటుంబాలతో కలిసి నివసిస్తున్న కార్మికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొనీ ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ అంశాన్నిపై ప్రత్యేక దృష్టి సారించి జీఎం సుధాకర్ రావు వెంటనే స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాకు క్యాడర్ స్కీం అమలు చేయండి

**ఏసీఎంవో,జీఎంలకు పారామెడికల్ సిబ్బంది వినతి**

**గోదావరిఖని , జులై 5(ప్రజా జ్యోతి) :**
సింగరేణిలో పనిచేస్తున్న తమకు క్యాడర్ స్కీమ్ అమలు చేయాలని సింగరేణి పారామెడికల్ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శనివారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఏసీఎంవో డాక్టర్ అంబిక కు పారామెడికల్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు.వార్డ్ అసిస్టెంట్ లకు గ్రేడ్ హెచ్ ఇవ్వడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని,కోల్ ఇండియాలో అదే డెసిగ్నేషన్ కి గ్రేడ్ ఈ ఇస్తున్నారని ఏసీఎంవో దృష్టికి తీసుకెళ్లారు.సింగరేణిలో గ్రేడ్ ఈ చేరుకోవడానికి దాదాపు 20 సంవత్సరాల సమయం పడుతుందని చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఏసీఎంవో డాక్టర్ అంబిక ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వార్డు అసిస్టెంట్స్ కు హామీ ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది దాసరి అనిల్,సంతోష్,భాస్కర్ పాల్గొన్నారు.



# కొరపల్లి విద్యార్థిని స్పందనకి బాసర ఐఐటిలో సీటు

**జమ్మికుంట, జూలై05( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలం కొరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన గిరవేణి స్పందన కు బాసర ఐ ఐటిలో లో సీటు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 557 మార్కులతో మండల స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మొదటి స్థానంగా నిలిచిందని తెలిపారు.సీటు సాధించిన స్పందన ని మండల విద్యాధికారి హేమలత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# నైపుణ్యాభివృద్ధి ఉపాధికి మార్గం

**- ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోండి**

**- సింగరేణి సిఎస్ఆర్ పథకం ద్వారా శిక్షణ తరగతులు**

**- జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు , కొలిపాక నాగేశ్వరరావులా పిలుపు**




**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ సిఎస్ఆర్ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలని రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ జీఎం కొలిపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో సోలార్ టెక్నీషియన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ తరగతుల్లో 30 మంది అభ్యర్థులకు రెండు వారాలపాటు ఉచిత శిక్షణ ఇవ్వగా శనివారం జీఎంలు పాల్గొని అభ్యర్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా, పరిసర గ్రామాల నిరుద్యోగులకు ఉపాధి కల్పన దిశగా సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 రకాల కోర్సులలో శిక్షణ అందుబాటులో ఉందని తెలిపారు. సోలార్ టెక్నాలజీకి భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉండనుండటంతో ఈ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బండి.సత్యనారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు అశోక్, అభ్యర్థులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు బాధ్యతతో పనిచేయాలి

**- ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేదు**

**- ఆర్డీవో సురేష్**



**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :**
ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని బూత్ లెవెల్ అధికారులను మంథని ఆర్డీవో సురేష్ సూచించారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదర్శ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న బీఎల్ఓలా శిక్షణాలో భాగంగా శనివారం రత్నాపూర్ గ్రామ రైతు వేదికలో తహసీల్దార్ పి.సుమన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిఎల్వోలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయడం బిఎల్వోల ప్రధాన బాధ్యత అని, వార్షిక సవరణల సమయంలో గ్రామస్థులకు ఈ హక్కు కల్పించేందుకు ప్రతి ఇంటిని సందర్శించాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ లిస్టులో చేర్చడం, ఊరు వదిలినవారి పేర్లు, మరణించినవారి వివరాలను తొలగించడం అవసరం అని వివరించారు. ఓటరు లిస్టు పర్యవేక్షణ, నిక్షిప్తత కీలకమని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్వోలు పని చేయాలని, పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని బిఎల్వోలు హాజరయ్యారు.

# డిజిటల్ విద్యే భవిష్యత్ దారి

- మంత్రి శ్రీధర్ బాబు

- ప్రభుత్వ పాఠశాలలో టెక్నాలజీని ప్రవేశపెడతాం

- మంథనిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

రామగిరి, జూలై 6 (ప్రజాజ్యోతి) :భవిష్యత్తు తరం పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన తప్పనిసరని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లోనూ నూతన సాంకేతిక పాఠాన్ని ప్రవేశపెడుతోందని చెప్పారు. ఈ సందర్భంగా మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో రూ.58 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూములు, లైబ్రరీలను ప్రారంభించారు. ఈ పాఠశాలను పూర్తిస్థాయిలో డిజిటల్ పాఠశాలగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఏఐ టూల్స్, రోబోటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అంశాల్లో శిక్షణ అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కూడా డిజిటల్ బోధనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల సహాయంతో మిగిలిన తరగతులను కూడా డిజిటల్‌గా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మంథనిలోని ప్రోటోటైప్ ఇన్నోవేషన్ సెంటర్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. విద్యా రంగానికే కాకుండా, మంథని పట్టణం సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని శనివారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా జూనియర్ కళాశాల మైదానంలో రూ.35 లక్షలతో సింథటిక్ టెన్నిస్ కోర్టు, రూ.10 లక్షలతో చిల్డ్రన్ పార్క్, రూ.4.05 కోట్లతో రావుల చెరువు బ్యూటిఫికేషన్, రూ.2.99 కోట్లతో అయ్యగారి చెరువు అభివృద్ధి, గంగపురి వద్ద రూ.2.55 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం వంటి పనులకు ప్రారంభం పలికారు. అదనంగా, బోయిన్‌పేటలో రూ.12 లక్షలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, ఉషా ఇంటర్నేషనల్ %-% సీతారామ సేవా సదన్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత శిక్షణ కేంద్రాలు, గ్యాస్ ఆధారిత ముక్తి దామం కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్‌డిఓ సురేష్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ సంక్షేమానికి పకడ్బందీ చర్యల

- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు

రామగిరి, జూలై 6 (ప్రజాజ్యోతి) :జర్నలిస్టుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ప్రజల సమస్యల పరిష్కారంలో పాత్రికేయులు కీలకంగా వ్యవహరిస్తు, 'నాల్గవ స్థంభంగా' సమాజానికి అండగా నిలుస్తున్నారన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, గతంలో మంథని జర్నలిస్టులకు స్థలాల పట్టాలు పంపిణీ చేశామనీ, ఇకపై ఇందిరమ్మ ఇండ్ల కింద, సీఎస్ఆర్ నిధుల వినియోగంలోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. "ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా... మంథని ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం. ఇది నా కర్తవ్య భావన. అభివృద్ధికి సంబంధించి ఎక్కడా రాజీ పడలేదు" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆలోచనలే సమ సమాజానికి మార్గదర్శి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్

రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ఈ దేశానికి మార్గదర్శక శక్తిగా నిలిచాయని, వాటిని అనుసరించడం ద్వారా సమానత్వ సాధ్యమవుతుందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. శనివారం రామగుండం-3, ఏఎల్పీ పీపీ గనిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని, జిఎంఎల్ నరేంద్ర.సుధాకర్ రావు కొలిపాక.నాగేశ్వరరావు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తత్వం కేవలం ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాల వారికి ప్రేరణ. యువత ఆయన ఆశయాల అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎల్పీ ప్రాజెక్టు ఆఫీసర్ జనార్ధన్, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ సంఘం 140/2018 జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ మహంకాళి శంకర్ దయాల్ శర్మ, బ్రాంచ్ సెక్రటరీ ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ బండి భాస్కర్, కలువల విజయ్ కుమార్, జనగాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

- కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు మద్దతు ఇవ్వాలి

- కార్మిక యూనియన్ల జేఏసీ కన్వీనర్ కోట రవీందర్ రెడ్డి పిలుపు


రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) : జూలై 9న జరగబోయే దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులు కూడ పోరాటంలో భాగస్వాములవ్వాలని సింగరేణి యూనియన్స్ జేఏసీ కన్వీనర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2లోని సీ5 కంపెనీ వద్ద శనివారం నిర్వహించిన కార్మిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఆధ్వర్యంలోని వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 చెల్లిస్తూ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని" డిమాండ్ చేస్తున్నారు.కార్మికుల హక్కులను కాలరాసే బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క కార్మికుడు పోరాటంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలోఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య, సిఐటియు నాయకుడు కుమార్, ఐఎన్టీయూసీ జిఎం కమిటీ మెంబర్ సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, బుద్దే సదానందం, కోలా అనిల్, అద్దూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ ఆలయం వద్ద బిజెపి స్వచ్ఛ భారత్ కార్యక్రమము

సుల్తానాబాద్ జూలై 5 (ప్రజా జ్యోతి) : భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో 2వ వార్డ్ పోచమ్మ తల్లి ఆలయం వద్ద తొలి ఏకాదశి పండుగ అలాగే ఆషాడ మాసం సందర్భముగా పోచమ్మ తల్లి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకోవడం జరుగుతుంది. కావున పరిసర ప్రాంతము పరిశుభ్రంగా ఉండటం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సందర్భముగా బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. 80సం.రాలు చరిత్ర కలిగిన పోచమ్మ తల్లి ఆలయం గత పాలక వర్గం నిర్లక్షముతో నిరాదరణకు నోచుకున్నది. భక్తులకు సరి అయిన వసతులు లేక ఆలయం శిధిలావస్థలో ఉండి ఆలయ పై కప్పు కుంగి పోయి కూలి పోయే పరిస్థితిలో ఉన్నది. రాత్రి పూట మందు బాబులకు అడ్డగ మారినది. ఆలయానికి సంభందించిన భూమి ఆక్రమణకు గురి అయి వచ్చిన భక్తులకు ఉండడానికి చోటు సరిపోక అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ పట్టణ అధ్యక్షులు ఏళ్లంకి రాజన్న, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు ఎన్ ఎస్ సి వనజా, మాటూరి లత, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేని సదయ్య, శేకర్ మాస్టర్, బుర్ర సతీష్, శ్రీగిరి సుధాకర్, రామిడి రవీందర్, వేముల శ్రీనివాస్, పోచంపల్లి ఈశ్వర్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కందునూరి మనోహర్, దేశెట్టి అనిల్, గాదం శివ, గాదాసు విజయ్, పురెళ్ళ అశోక్, అసరి మహేష్,





# విద్య పట్ల కృషి పట్టుదల విజయానికి నిదర్శనం

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 5: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోడల్ స్కూల్లో చదువుకుంటున్న ఆర్ సహస్ర వర్షిని జి వేదప్రియ దశరథీలు ఐఐటి బాసరలో ప్రతిభ కనబరిచి సీట్లు సంపాదించారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులుతదితరులు అభినందించారు.

## మడేల్ అయ్యా దేవుని కృపతో ప్రజలంతా చల్లగా ఉండాలి

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 5:
మడేల్ అయ్యా దేవుని కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దేవుడైన మడేల బోనాల కార్యక్రమాన్ని రజక కులస్తులు ఘనంగా నిర్వహించారు ఈయన పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు ఈయనను రజక కులస్తులు శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రావి సదానందం మాజీ సర్పంచ్ అటికం శంకరయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్ ఉదయ్ రజక కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 5:
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన పెరుగు సదయ్య ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శనివారం రోజున పరామర్శించి సంతాపం వెలుబుచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం పోచాల సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ లతోపాటు ఎనగంటి రవి బంద మల్లారెడ్డి ఉయ్యాల పోచాలు బుర్ర శ్రీనివాస్ తిప్పని రాజయ్య చల్ల స్వామి ఉయ్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోర్సును రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 5:
కార్మికులకు నష్టం చేస్తూ యజమానులకు లాభం కలిగించే నాలుగులేబర్ కోర్సులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను ఆయన శనివారం రోజున ఆవిష్కరించారు కరపత్రాలను పంచారు ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల లక్ష్మణ్ నెల్లి కొమురయ్య ప్రేమ్ కుమార్ మహేష్ అంజయ్య మధునయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానం పై ఉంటుంది**

**వయోవృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని దరఖాస్తు పై తీర్పు వెలువరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూలై -05:
వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు.రామగుండం మండలములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ బ్రాంతులకు గురిచే స్తున్నాడని, అంతే కాకుండా శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ శ్రీయుత జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారికి తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణ , సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని తెలిసింది. ఈ విషయములో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(%ఎ%) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఒకవేళ ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఇట్టి ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి , సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడమైనది. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

# అభిప్రాయం సేకరించకుండా అభివృద్ధి వద్దు

**- మేడిపల్లి భూములపై సర్వేకు రైతుల విముఖత**

**- శుక్రవారం సర్వే అడ్డుకున్న రైతులు.. శనివారం ఆర్డీవోకు వినతి**

రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :
ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులో చేపడుతున్న భూ సేకరణకు రైతుల వ్యతిరేకత ముదురుతోంది. శుక్రవారం సర్వే నిమిత్తం మేడిపల్లి భూములకు వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానిక రైతులు అడ్డుకున్నారు. ప్రజాభిప్రాయం లేకుండా భూములు కొల్లగొట్టే ప్రయత్నాన్ని తాము సహించబోమని, అభిప్రాయ సేకరణ లేకుండా అభివృద్ధి వద్దంటూ స్పష్టం చేశారు. గతంలో కృషి విజ్ఞాన కేంద్రం కోసం అప్పటికే తమ భూములు కోల్పోయామని, ఇప్పుడు మిగిలిన భూములను కూడా తీసుకుంటే ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తు, శుక్రవారం సర్వేను అడ్డుకొనగా అధికారులు అక్కడి నుంచే వెనుదిరిగారు. అయితే, ఈ సంఘటనపై రైతులు శనివారం మరో ముందడుగు వేశారు. రత్నాపూర్ రైతు వేదిక వద్ద బిఎల్ఓల సమావేశానికి రామగిరి తహసిల్దార్ పి సుమన్ తో కలిసి హాజరైన మంథని ఆర్డీవో సురేష్ను మేడిపల్లి రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. "రైతును కూలీగా మార్చే అభివృద్ధి మాకు వద్దు. దౌర్జన్యంగా సర్వే చేయడం ఏమిటి?"



అంటూ అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల పేరిట గ్రామభూములు తీసుకోవడం వలన మూగజీవులూ, రైతులూ నిరాశ్రయులవుతారని వారు ఆర్డీవో సురేష్ కి తెలిపారు. రైతుల వినతిని స్వీకరించిన ఆర్డీవో రెండు రోజుల్లో గ్రామస్తులకు స్పష్టత ఇస్తామనీ తెలిపినట్లు రైతులు పేర్కొన్నారు. రైతులు కొండ లక్ష్మణ్, భరత్, మధుకర్, లక్ష్మణ్, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... యువకుని మృతి

జమ్మికుంట, జూలై04,( ప్రజాజ్యోతి ):
రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన జమ్మికుంట పట్టణంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణ సీఐ రామకృష్ణ వివరాల ప్రకారం టేకుమాట్ల మండలం వెంకట్రావుపల్లి కి చెందిన జోడు కుమార్ (27) ఆబాది జమ్మికుంటలో బంధువుల ఫంక్షన్ వెళ్లి ఇంటికి తిరిగి వెళ్తుండగా కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఎదురుగా వస్తున్న రామన్నపల్లి కి చెందిన పూరెల్ల మధుకర్ బైక్ కి ఢీకొట్టగా అక్కడికక్కడే కుమార్ మృతి చెందినట్లు తెలిపారు.



# నేడే తొలిఏకాదశిఈ ఏకాదశీ తోనే పండగలు ప్రారంభం



జగిత్యాల, జులై 05,(ప్రజాజ్యోతి):

హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి. ఈ తొలి ఏకాదశి పర్వదినం నుంచే పండగలు ప్రారంభమవుతాయి అని లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఈ క్రింది విధంగా వివరించారు ఇప్పటి నుంచి వరసగా వినాయక చవితి, దసరా , దీపావళి , సంక్రాంతి పండగలు ఒకదాని తర్వాతఒకటి వస్తాయి. ఏకాదశి అత్యంత ముఖ్యమైన ఉపవాసాలలో ఒకటి. హవన యజ్ఞం, వేద ఆచారాల కంటే ఏకాదశి ఉపవాసం ఎక్కువ ఫలవంతమైనదిగా చెబుతారు. ఈ రోజున విష్ణువును పూజించి, ఉపవాసంఉండటం ఆచారం.హైందవ సంప్రదాయంలో తొలి ఏకాదశి పండుగకి విశేషమైన స్థానముంది. దీన్నే శయని ఏకాదశి లేదా హరివాసరం లేదా పేలాల పండుగ అని కూడా పిలుస్తారు.ఈ సంవత్సరం జూన్ 26 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది ఈ ఏడాది 2025 జులై 6వ తేదీన ఈ తొలి ఏకాదశి పండుగ వచ్చింది అని లక్ష్మి నరసింహ స్వామీ ఉపసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరిస్తూ ఏకాదశి అంటే 11 అని అర్థంఇందులో విశేషం అంటే ఏమిటంటే.. మనకుండే 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు.. వీటన్నింటినీ కలిపి పనిచేయించే మనస్సు (అంతరేంద్రియం). ఈ 11 ఇంద్రియాలు ఏకోన్ముఖంగా శ్రద్ధతో శ్రీ మహావిష్ణువును స్మరించే సమయమే ఈ ఏకాదశి పండుగ. ఈ నేపథ్యంలో తొలి ఏకాదశి పండుగ విశిష్ట, పూజా విధానం గురించి వివరణగా చెపుతూసాధారణంగా ఒక ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు వచ్చే ఏకాదశినితొలిఏకాదశిగాపిలుస్తారుహిందూ పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై సుమారు 4 నెలల పాటు శయనిస్తాడు. అనంతరం అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే కార్తీక శుద్ధ ఏకాదశి (ప్రబోధినీ ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు తిరిగి మేల్కొంటాడట. శ్రీ మహావిష్ణువు నిద్రించే ఈ 4 నెలల్ని చాతుర్మాసాలుగా అభివర్ణిస్తారు. తొలి ఏకాదశి నుంచి ఈ నాలుగు నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు.వాస్తవానికి ఈ పరిణామాలను పరిశీలిస్తే.. ఈ సమయంలో ప్రకృతిలో జరిగే మార్పులే (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాల గమనాలు) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఈ సమయంలో బాగా గమనిస్తే.. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు తొలి ఏకాదశి రోజు నుంచి దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తాడు. ఈ విధంగా సూర్యుడు దక్షిణ దిశకు మరలినట్లుకనిపించడందక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. అంతే కాకుండా ఇదే మాసంలో చాతుర్మాస వ్రతం కూడా ప్రారంభం అవుతుందిఎంతోమహిమాన్వితమైన ఈ తొలి ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే అశ్వమేధ యాగం చేసినంత, 60 వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యఫలం లభిస్తుందని ఈ తొలి ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి హిందూ పురాణాలు చెబుతున్నాయి అని తెలిపారు మహాసాధ్వీ సతీ సక్కుబాయి ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించి మోక్ష సిద్ధి పొందని కూడా చెబుతారు. అంతటి విశిష్టత కలిగిన ఈ ఏకాదశి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడమే మన తొలిఏకాదశి రోజు ఏం చేయాలి ఈ ఏకాదశి రోజున ఉపవాసం ఆచరించాలి. ఒకవేళ కుదిరితే రాత్రంతా జాగరణ చేయాలి. నిర్మలైన మనస్సుతో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణు భాగవతాన్ని పఠించడం చేయాలి. మరుసటి రోజు అంటే ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. ఈ తొలి ఏకాదశి రోజున ఆవును పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని కూడా చెబుతారు. తొలి ఏకాదశి రోజు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృ దేవతలకు ఎంతో ఇష్టమట. అలాగే.. ఈ కాలంలో వాతావరణ పరిస్థితులు కూడా మార్పులు వస్తాయి కాబట్టి శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుందట. కనుక ఏకాదశి రోజు ఆలయాల్లో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా ఇప్పటికీ వస్తోంది.అని తొలిఏకాదశి విశిష్టతను అర్చకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరించారు.

# భక్తి పరవశంలో జగన్నాథ రథయాత్ర

**బంగారు చీపురుతో స్వామివారి రథ మార్గన్నీ శుభ్రపరిచిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ బ్యూరో, జూలై 5,(ప్రజాజ్యోతి)

జగన్నాథ రథయాత్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలో గురువారం జగన్నాథ స్వామివారి రథయాత్ర వైభవంగా నిర్వహించబడింది. భక్తుల ఉత్సాహం, పరిపూర్ణ భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ మహాయాత్రలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా పాల్గొన్నారు. స్వామివారి రథమార్గాన్ని స్వచ్ఛపరచు తూ బంగారు చీపురుతో ఊడుస్తూ తన వినమ్రతను చాటారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు.ఈ రథయాత్ర రాంనగర్ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం నుండి ప్రారంభమై మంకమ్మ తోట, గీతా భవన్ చౌరస్తా , బస్టాండు, కమాన్ చౌరస్తా, శాస్త్రి రోడ్, టవర్ సర్కిల్, వైశ్య భవన్ మీదుగా ఇస్కాన్ టెంపుల్ వరకు సాగింది. పాదుబడిన నగర వీధులు కూడా ఈ యాత్రలో పుష్పమాలలతో అలంకరించబడ్డాయి. వేదికల వద్ద మేళతాళాలు, హరినామ సంకీర్తనలతో భక్తి వాతావరణం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువత ఈ రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. విభిన్న రంగుల పట్టు చీరలు ధరించిన మహిళలు, సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న పురుషులు పండుగ శోభను రెట్టింపు చేశారు. కొందరు భక్తులు తలపై కలశాలు ధరించి రథాన్ని ముందుండి నడిపారు. శాంతియుతంగా రథయాత్ర కొనసాగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ రథయాత్ర నగర ప్రజలకు భక్తిశ్రద్ధలతో కూడిన ఓ విశేష అనుభూతిని మిగిల్చింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"జగన్నాథ స్వామి ఆశీస్సులతో జిల్లాకు శాంతి, సౌభాగ్యం చేకూరాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. వారితో పాటు పలువురు జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వాలంటీర్లు కార్యక్రమ నిర్వహణలో క్రియాశీలంగా పాల్గొన్నారు.

# నాచుపల్లిలో ఘనంగా మొహర్రం వేడుకలు

**త్యాగానికి,ధర్మానికి ప్రతీక మొహర్రం**

కొడిమ్యాల,జూలై 05,(ప్రజాజ్యోతి):

మండలం నాచుపల్లి గ్రామంలో శనివారం మొహర్రం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.పీర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకతీతంగా అందరూ పాల్గొని పూజించారు.ి ఎందుకు జరుపుకుంటారుత్యాగానికి,ధర్మానికి




ప్రతీకగా భావించే మొహరం ఉత్సవాలు 14వ శతాబ్దంలో కర్బల యుద్ధంలో శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి గుర్తుగా ప్రతి ఏటా మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.ప్రజల మధ్య ఇది పీరీల పండుగ అనే పేరుతో ప్రసిద్ధి చెందింది.తొమ్మిది రోజులపాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజు ఉదుపోగలు పీరీలకు సమర్పిస్తారు,ఊరేగింపులు నిర్వహిస్తారు.విశేషంగా ఉంటాయి.ముఖ్యంగా ఇంటి నుండి ప్రారంభమయ్యే పీర్ల ఊరేగింపు ఊరంతా తిరుగుతుంది.పీరీల ఏర్పాటు కోసం ఎంచుకున్న స్థలాన్ని అసురకాన్లా పిలుస్తారు.అక్కడ పెద్ద గోతిని తవ్వి,అందులో నిత్యం కట్టెలు కాల్చి,కొలిమిలా మార్చిన నిప్పులలోంచి పీరీలను ఎత్తుకొని తిరుగడం,అసేతుల హారతి,కాళ్ల గజ్జల సమాధి వంటి సంప్రదాయ పద్ధతులు ప్రజల భక్తిని ప్రతిబింబిస్తున్నాయి.ఈ పండుగలో మత,కుల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతున్నారు.పీరీల పండుగ అనేది ఊరిలో ఉన్న పేగుబంధాన్ని పెనువేసే పండుగగా భావిస్తారు.ఈరోజు ప్రత్యేకంగా పులివేషధారణలో వాడవాడల తిరుగుతూ డప్పు చప్పులతో భక్తిని చాటుకుంటూ,ప్రజలకు ఆశీర్వాదం అందించారు.

# అత్యవసర స్థితిలో అరుదైన దొరికే ఓ నెగెటివ్ రక్తం ను రక్తదానం

**- రక్తదానం చేసిన కోరుట్ల సోషల్ సర్వీస్ యువకులు**

కోరుట్ల జులై 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:



కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులు క్యాన్సర్ తో బాధపడుతున్న రోగికి చికిత్స నిమిత్తం అత్యవసర స్థితిలో అరుదైన దొరికే రక్తం ఓ నెగెటివ్ అవసరం ఉండగా రోగి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అమేర్ ఖాన్ సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి తమ సొసైటీ సభ్యులు హాఫిజ్ అన్సర్, షాహిద్ లను అత్యవసరంగా రక్తం అవసరం ఉందని చెప్పగా వారు కూడా స్పందించి వెంటనే మెట్పల్లి రక్తనిధి వెళ్లి రక్త దానం చేయడం జరిగింది.రక్త దానం చేసిన హాఫిజ్ అన్సర్, షాహిద్ లను రోగి బంధువులు, కోరుట్ల సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అమేర్ ఖాన్, జగిత్యాల రహమత్ పుర కొరకు చెందిన సామాజిక కార్యకర్త రియాజ్ ఉద్దీన్, సొసైటీ సభ్యులు షా ఖాన్,నజీమ్ సమద్ ఖాన్ లు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హసన్ పర్తి, జులై-05(ప్రజాజ్యోతి):

హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో కాజీపేట దర్గాకు చెందిన యాకూబ్ పాషా (70) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ హనుమకొండ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనగా యాకుబ్ పాషా అక్కడికక్కడే మృతి చెందాడు. కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆషాఢ మాస బోనాల మహోత్సవం ఆరాధన, ఆవేశం, ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతీక



**ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్**

**జగిత్యాల టౌన్, జులై05,ప్రజాజ్యోతిః** తెలంగాణ భూమి భక్తి పరవశానికి పుట్టినిల్లు. ఈ భూమిపై ఆధ్యాత్మికత, సంప్రదాయం, సంస్కృతి సమపాళ్లలో చేరినట్లయితే, ప్రజల విశ్వాసం సజీవంగా ఉందని చెప్పవచ్చు. అలాంటి సంప్రదాయ పండుగలలో ఒకటి ఆషాఢ మాస బోనాల పండుగ. ఇది ఒక విశిష్టమైన శక్తి ఆరాధనకు, అమ్మవారిపై ఉన్న అపార భక్తికి, సమాజ సమైక్యతకు ప్రతీక. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో ఆదివారాల సందర్భంగా జరిగే ఈ పండుగ, తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను, ఆధ్యాత్మిక నిబద్ధతను ప్రతిబింబించే మహోత్సవంగా నిలుస్తోంది. హైదరాబాదు, సికింద్రాబాద్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, జగ్గాయపేట, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో ఈ పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపబడుతుంది.బోనం అనేది ఏమిటి?బోనం అనేది "భోజనం" అనే పదానికి సంక్షిప్త రూపం. అమ్మవారికి నివేదనగా సమర్పించే ప్రసాదాన్ని బోనంగా పిలుస్తారు. ఇందులో ప్రత్యేకంగా వండిన అన్నం, కూరగాయలు, పాలచిమ్మ, జీడిపప్పు, కొబ్బరితురుము, బెల్లం మొదలైనవి ఉంటాయి. వీటిని మట్టి గిన్నెలో లేదా లోహ పాత్రలో అమర్చిన తరువాత ఆ మహిళలు తమ తలపై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి సమర్పిస్తారు. ఇది వారి మొక్కుబడిగా, తమ ఇంటికి క్షేమం చేకూరాలనే ఆకాంక్షగా జరగుతుంది.ఆషాఢ మాసంలో ఎందుకు బోనాలు?ఆషాఢ మాసం ప్రకృతి పరంగా మార్పులకు, వాతావరణ వేళ్లకు కారణమయ్యే కాలం. వర్షాకాల ప్రారంభంలో వ్యాధులు విస్తరిస్తాయి. అటువంటి సమయంలో ప్రజలు అమ్మవారిని ప్రార్థిస్తూ, గ్రామానికి కల్యాణం కావాలని, క్షేమం చేకూరాలని మొక్కుతారు. ఇది ఒక రకంగా సమాజంలోని భయాన్ని పోగొట్టే, దైవంపై నమ్మకాన్ని పెంచే సామూహిక సాధన. శక్తి ఉపాసన ద్వారా ప్రజలు ఆత్మస్థైర్యాన్ని పొందతారు. ఇది కేవలం పూజాపద్ధతికే పరిమితం కాకుండా, ఒక సమాజ సంస్కృతి నిలిచే నడకగా భావించవచ్చు.బోనాల చరిత్ర: మహమ్మారికి ప్రత్యుత్తరంఈ పండుగకు చారిత్రక నేపథ్యం ఉంది. 1813లో హైదరాబాదు ప్రాంతంలో ప్లేగ్ మహమ్మారి విస్తరించింది. ప్రజలు బహిర్గతంగా వచ్చి, మహాకాళీ అమ్మవారిని ప్రార్థించి, ఆమెకు బోనాలు సమర్పిస్తే మహమ్మారి తగ్గుతుందని విశ్వసించారు. అలా ప్రార్థనలు జరిగి వ్యాధులు తగ్గినప్పటి నుంచి, ప్రతి సంవత్సరం ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారు. ఇది ఒక వైవిధ్యభరితమైన భక్తి ప్రదర్శన మాత్రమే కాదుబీ ఒక చారిత్రక శక్తి పునరుద్ధరణ.పూజావిధానం %–% తలవంపుల సమర్పణబోనాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు చేస్తూ, మహిళలు ఆలయానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి బోనాన్ని సమర్పించి, ఆమెకు తలవంపులు తీసుకుంటారు. అంటే, కొంత మంది భక్తులు తలకట్టలు తీసుకుంటారు, కొంతమంది పాదయాత్రగా ఆలయానికి చేరుకుంటారు. దేవాలయం వద్ద డప్పుల మేళం, మంగళ వాయిద్యాలతో పాటు పోతరాజుల నృత్యాలు జరగడం ద్వారా వాతావరణం ఆధ్యాత్మికంగా మారుతుంది.పోతురాజు %–% అమ్మవారి రక్షకుడుబోనాల వేళ పోతురాజు పాత్ర చాలా ముఖ్యమైనది. ఆయన అమ్మవారి ముందు నడిచే వ్యక్తి. ఆయన శరీరమంతా ఎరుపు గంధంతో పూసుకుని, బెల్లంతో చేసిన కొప్పులు కట్టుకుని, మడిపదంగులతో ఆడుతూ, తలపై జండాలతో ఊగుతూ ఊరేగుతాడు. ఇది ధైర్యానికి, శక్తికి, రక్షణకు ప్రతీక. పోతురాజు అమ్మవారి సైనికునిగా ప్రజల విశ్వాసంలో నిలిచాడు.గోల్కొండ బోనాలు %–% ప్రారంభ ఘట్టంఆషాఢ మాసం మొదటి ఆదివారం గోల్కొండ కోటలోని జగదాంబా ఆలయంలో బోనాల కార్యక్రమం ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి సహా పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. ఇది అధికారికంగా బోనాల పండుగ ఆరంభానికి సంకేతంగా భావించబడుతుంది. గోల్కొండ తరువాత లాలదర్వాజ మహంకాళి, ఉజ్జయినీ మహంకాళి, అక్కన్న మదన్న ఆలయాలలో పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాలు నిర్వహిస్తారు.సాంస్కృతిక ప్రదర్శనలు %–% జానపద స్ఫూర్తిబోనాల వేళలో జానపద కళలు ప్రత్యేక ఆకర్షణ. చిందులు, డప్పులు, నాటి వేషాలు, మంగలవాయిద్యాలు, హరిదాసులు, ఒగాళ్ళు, బుర్రకథలు %–% ఇవన్నీ సమాజాన్ని ఒక మానసిక ఉల్లాసానికి తీసుకెళ్తాయి. ఇది నగరం, గ్రామం తేడా లేకుండా ప్రతి చోటా కనిపించే సంబరశోభ. యువతుల నృత్యాలు, పిల్లల తలపట్టి ఊరేగింపులు, వృద్ధుల మొక్కుబడులు అన్నీ కలిసిన అద్భుత సమ్మేళనం బోనాలు.మహిళల పాత్ర – సమాజానికి శక్తి రూపంబోనాల పండుగలో మహిళల పాత్ర అమోఘం. వారు తలపై బోనం పెట్టుకుని నడవడం, నైవేద్యాన్ని సమర్పించడం, కుటుంబం శ్రేయస్సు కోసం మొక్కుబడిగా పూజించడం %–% ఇవన్నీ స్త్రీ శక్తిని ప్రతిబింబిస్తాయి. ఇది మన సంప్రదాయాల్లో మహిళకు ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుంది. అమ్మవారి రూపంలోనే మహిళల ఆరాధన జరుగుతుంది.బోనాల సందేశం %–% భక్తి, ఐక్యత, శాంతిఈ పండుగ ద్వారా మనకు భక్తి, ఆత్మవిశ్వాసం, సమైక్యత అనే శక్తులు ప్రసాదించబడతాయి. ఇది కేవలం ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు, ఒక జాతి ఆత్మను ప్రతిబింబించే అనుబంధం. ఇది ప్రజలలో భక్తిని పెంచే, భయాన్ని తగ్గించే, సమాజాన్ని ఐక్యంగా ఉంచే ఒక శక్తివంతమైన భక్తి సంబరం.ఉపసంహారంగా:ఆషాఢ మాస బోనాల పండుగ అనేది తెలంగాణ సమాజానికి ఆధ్యాత్మిక సంపద. ఇది ఒక సాంస్కృతిక సంబరం, ఒక శక్తి ఆరాధన, ఒక సామాజిక ఐక్యత. అమ్మవారి చక్కని కరుణ, బోనాల రూపంలో వచ్చిన శక్తి ప్రతి ఇంటికి శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి చేకూర్చాలని ప్రార్ధన. భక్తిలో మునిగిపోయే ఆప్తుల మనసు ఒక తాత్విక ప్రకంపనతో నిండిపోవాలని, శక్తి స్వరూపిణి అమ్మవారు అందరికీ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## వీరుల ప్రాణత్యాగనికి ప్రతీక...(మొదటిపేజీ తరువాయి)

అల్లాహ్ ఆదేశాలను పాటించకుండా అక్కడి ప్రజలకు వివిధరకాలుగా చిత్రహింసలకు గురి చెస్తూ ఉంటాడు. యాజీద్ పెట్టె బాదల నుండి తమకు విముక్తి కల్పించాలని ఇస్లాంనుఅల్లాహ్ ఆదేశాలను పరిరక్షించాలని మదీనాలలో ఉంటున్న మహ్మద్ ప్రవక్త చిన్న మనవడు హజ్రత్ ఇమాం హుస్సేన్ కు "కూఫి" రాజ్యానికి రావలసిందిగా అక్కడి ప్రజలు ఆహ్వానం పంపుతారు. అక్కడి ఆహ్వానం అందుకున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ముందు వారి బాబాయ్ కుమారుడైన హజ్రత్ ముస్లిం (రజి)ను అక్కడికి పంపి కర్బాలా ప్రజలకు అల్లాహ్ సందేశాలను తెలియజేయగా ఎంతో మంది కర్బాలో ప్రజలు విశ్వాసులుగా పరివర్తన చెందారు. ఇది నచ్చని యాజీద్ రాజు పగబట్టి ముస్లిం (రజి)ను వారి భార్య పిల్లల్ని సేవకులను హతమారుస్తారు.ఇస్లాం మత విశ్వాసులను మట్టు పెట్టాలన్న ధ్యేయంతో ఉన్న వారి సంఖ్య పెరిగింది. విశ్వాసులకు అవిశ్వాసులు పెట్టే బాధలను భరించక హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు మదీనా నుండి కర్బాలాకు రావల్సిందిగా అక్కడి ప్రజలు కొరుకుంటారు. అక్కడి ప్రజల బాధలను తీర్చడానికి హజ్రత్ హుస్సేన్ కుటుంబసభ్యులు మరియు మిత్రులు 72 మందితో ఒక్క బృందంలా ఏర్పాడి మొహర్రం నెలలో కర్బాలా ప్రాంతానికి వస్తారు. వారు వేళ్ళే దారిలో దైవాజ్ఞను అనుసరించి "ఫిరాత్" తటాకం దగ్గర గూడారాలు వేసుకుని అవిశ్వాసులను ఎదుర్కొనెందుకు సిద్దపడ్డారు, హజ్రత్ హుస్సేన్ కర్బాలా వచ్చిన విషయం తెలిసిన రాజు యాజీద్ ఎక్కడ తన ప్రజలు అల్లాహ్ సందేశాలను ప్రవచనాలు విని విశ్వాసులుగా మారితన రాచరికానికి తుదిముట్టిస్తారని భయపడి ఆ 72 మంది పై యుద్ధం ప్రకటిస్తాడు. అక్కడి రాజు... "పశు పక్ష్యాదులకు నీరు అందివ్వమని విశ్వాసులకు మాత్రం త్రాగు నీరు ఇవ్వరాదని" హుకుం జారీ చేశాడు. దాహంతో అలమటిస్తూ వెళ్ళిన ఒక్కొక్కరిని అవిశ్వాస శత్రు సైనికులు హత మార్చారు. త్రాగునీటికై యుద్ధం కొనసాగింది. హజ్రత్ హుస్సేన్ ను హతమార్చాలనే పన్నాగం పన్నిన యాజీద్ వర్గీయులు యాజీద్ సైనికాధికారి ఇబ్నేసాద్ సుమారు లక్షమంది సైన్యంతో కర్బాలా మైదానంలో తొమ్మిది రోజులపాటు భీకర పోరాటంలో హజ్రత్హుస్సేన్ బృందాన్ని చుట్టుమట్టి ఎటువంటి ఆయుధాలు లేని విరికి వివిధ రకాలుగా చిత్రహింసలు గురిచేస్తూ హజ్రత్ హసన్ కుమారుడు హజ్రత్ ఖాసింతో సహ ప్రతి విశ్వాసిని కిరాతకంగా బాణాలు, ఈటెలతో గురి చూసి హతమార్చారు. ధీరత్వంతో శత్రువులకు ఎదురొడ్డి నిలిచి పోరాడుతున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ శత్రుబాణాలు జల్లెడ పట్టాయి. ఒంటిపై గాయాలతో నెత్తురొడుతూ గుర్రం పై నుంచి నేలపై పడి రక్తపు మడుగులోనే నమాజు చేయ సంకల్పించాడు. ఎంతటి విపత్కర పరిస్థితుల్లోను నమాజ్ (ప్రార్ధన )చేయడం మరువని హజ్రత్ హుస్సేన్ యుద్ధం జరుగుతున్న సమయంలో నమాజ్ చేస్తుండగా శత్రుదాడికిలోనై కర్బాలా మైదనంలో శిరచ్చేదనం చేస్తారు. ఇది మొహర్రం పదోతేదిన జరగడంతో ఆ రోజును షహదత్ (శోకతప్తదినం)గా పాటించడం ఆనవాయితి. మహ్మద్ ప్రవక్త, మనవలుగా హజ్రత్ హసన్బీహజ్రత్ హుస్సేన్ లోకానికే కాదు దైవానికి ప్రీతిపాత్రులైనారు. శత్రువుల విజయం తాత్కలికం,సత్యవాదుల త్యాగనిరతిని ఎందరినో జ్ఞానోన్ముఖులుగా నిలిపింది. ప్రజలు ఈ మొహర్రం మాసంలో ఉపవాసాలుంటూ అన్నదానాలు చేస్తు ఆనాటి వారి సహసాల్ని కీరిస్తూ అల్లాహ్ పట్ల విధేయతతో పరిపూర్ణ విశ్వాసంతో మహ్మద్ ప్రవక్త చూపిన రుజుమార్గాన్ని అనుసరిస్తున్నారు. ఇస్లాంను పరిరక్షించేందుకు అల్లాహ్ ప్రసన్నత కోసం మదీనా నుండి కర్బాలాకు వచ్చి యుద్ధంలో వీరమరణం పొందిన వీరి త్యాగలను స్మరించుకుంటు ప్రతి సంవత్సరం జరుపుకునే పండుగ మొహర్రం. దివ్య ఖురాన్ ప్రకారం దైవ ప్రేమ ముందు సకల ప్రేమలను ఎలాంటి అరమరికలు లేకుండా త్యాగం చేసిన వాడే నిజమైన ముస్లిం. మొహరం పండుగ అటువంటి ఓ తర్పణాన్ని మనకు గుర్తు చేస్తుంది. మొహరం పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణను గుర్తుచేస్తూ మనకు ఆదర్శప్రాయంగా నిలిచివున్నాయి. మొహర్రం నెలలో మొదటి పదిరోజులు ముస్లింలు ఎలాంటి ఆడంబరాలు, శుభకార్యలు చేయడానికి ఇష్టపడరు. మొహర్రం 9,10 తేదిలలో ఉపవాసాలు పాటించి హజ్రత్ హుస్సేన్ మనశ్శాంతి కోసం ప్రార్ధన చేస్తారు. చివరి రోజు "షహదత్" నాడు తమ ఇళ్లలో తయారు చేసిన షర్బత్( తీయని క్షీర పానీయం)ను కొత్త కుండలో పోసి పిల్లలు పెద్దలకు పంచుతారు. జమ్మికుంట పట్టణంతో పాటు బిజిగిరి షరీఫ్, మడిపల్లి,తనుగుల, వావిలాల,మాచనపల్లి తదితర గ్రామంలో పీర్లను (ఆలం) అషురుఖానా (సావడి)లో ప్రతిష్టిస్తారు. అదే ప్రాంగణంలో అగ్నిగుండం (అలావా) ఏర్పాటు చేస్తారు. షహదత్ రోజున పీర్లను చెరువులో నిమజ్జనం చేస్తారు... మొహర్రం నెల పట్ల సామాన్య ప్రజల్లో కొన్ని అపోహాలు, మూఢాచారాలు నెలకొన్ని ఉన్నాయి. ఈనెల మొహర్రం పదో తేదీన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (రజి)అమరగతులైన రోజును పురస్కరించుకొని పీర్లను ఎత్తడం, మాతc చేయడం (గుండెలు బాదుకోవడం), పెడబొబ్బులు పెట్టి ఏడవడం, నిప్పుల్లో దూకడం మొదలైనవి చేస్తుంటారు. ఆయన ఏ ఉద్దేశం కోసం అయితే అమరగతి పొందారో ఆ విషయాన్ని విస్మరించి, ఇలాంటి అర్థం పర్థం లేని ఆచారాల్లో చిక్కుకుపోతున్నారు. దైవ మార్గం అమరగతి పొందిన వారు సజీవులని దివ్య ఖురాన్ లో పేర్కొనడం జరిగింది. కాబట్టి జీవించి ఉన్న వారికి మాతం (గుండెలు బాదుకోవడం) చేయకూడదు. పీర్లను ఎత్తడం ఊరేగించడం, దట్టిలు సమర్పించడం మొదలైనవి షిర్క్ (బహుదైవారాధన) కిందికి వస్తుంది. మొహర్రం నెలలో పెళ్లిళ్లు జరుపకూడదని అంటుంటారు. ఇది కూడా మూఢనమ్మకమే. అన్ని నెలలు,అన్ని దినాలు దైవానీవే, అన్ని మంచి రోజులే. ఇస్లాంలో మూఢాచారాలకు, మూఢనమ్మకాలకు చోటు లేదు. కాబట్టి ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి వారి ధార్మిక బాధ్యతను గుర్తెరిగి మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం చూపిన మార్గాన్ని అనుసరించినట్లయితే నిజమైన లోక కళ్యాణం జరుగుతుంది..